నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

గురువారం 2 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 2, 2023 | SANGAREDDY | పేజీలు PAGES : 12




# దశమార్చిన దళితబంధు

- దళితుల కుటుంబాల్లో వెలుగులు
- ఉమ్మడి మెదక్ జిల్లాలో విజయవంతంగా పథకం అమలు
- సక్సెస్‌ఫుల్‌గా యూనిట్లు రన్ చేస్తున్న లబ్ధిదారులు
- ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న దళిత కుటుంబాలు
- తాము ఉపాధి పొందుతూ.. మరో పది మందికి ఉపాధి కల్పన
- నాటి దళిత చైతన్యజ్యోతి.. నేటి దళితబంధు
- మారుతున్న దళితుల తలరాతలు

**పేదరికంలో మగ్గిన దళితుల జీవన విధానాన్ని దళితబంధు** పథకం మార్చేస్తున్నది. అరిగోస పడినచోటే ఆత్మగౌరవంతో జీవించేలా తోడ్పాటును అందిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి అందిస్తున్న రూ.పది లక్షలతో యూనిట్లు ఏర్పాటు చేసుకుని జీవితానికి బాటలు వేసుకుంటున్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయంతో లబ్ధిదారులు తమ కాళ్ల మీద తాము నిలబడి..మరో పది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. మరోవైపు లబ్ధిదారుల నుంచి రూ. 10 వేలు సేకరించి, మరో రూ 10 వేలు ప్రభుత్వం జమచేసి దళిత రక్షణనిధిని ఏర్పాటు చేసి ఆ కుటుంబాలకు ధీమాను కల్పిస్తున్నది. తొలి విడతలో ఉమ్మడి మెదక్ జిల్లాలో 1194 కుటుంబాలకు రూ.115.40 కోట్లు అందించింది.వారంతా ఇష్టమైన యూనిట్లు ఎంచుకుని విజయవంతంగా నడుపుకొంటున్నారు. నిన్నమొన్నటి వరకు కూలీలుగా ఉన్న దళితులు ఓనర్లుగా మారి మెరుగైన జీవితం గడుపుతున్నారు. మూడు పూటలా తిండికి కష్టమైన తమ జీవితాలు సరికొత్త ఆదాయ మార్గాలతో మలుపు తిరిగాయని దళిత కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. -సిద్దిపేట, నవంబర్ 1

(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

మధ్యపేజీల్లో..






సిద్దిపేటలోని 15వవార్డులో సెంట్రింగ్ దుకాణం వద్ద సుందు స్వామి

## మెదక్ ఎంపీపై ప్లాన్ ప్రకారమే దాడి

- హత్యా రాజకీయాలు చేయడం కాంగ్రెస్, బీజేపీలకు పరిపాటి
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కోడికత్తి డ్రామా అంటూ మాట్లాడటం సరికాదు..
- ఓట్ల కోసం హత్యా రాజకీయాలు చేయడం మంచిది కాదు
- మరోసారి పునరావృతమైతే ప్రతిఘటిస్తాం..
- అహింసా మార్గంలో సీఎం కేసీఆర్ తెలంగాణను సాధించారు..
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి

మిగతా IVలో..



ఆర్సీపురంలో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి

**మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై** ప్లాన్ ప్రకారమే దాడి జరిగిందని, కాంగ్రెస్, బీజేపీ ఓట్లకోసం హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నాయని, ఎంపీపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆర్సీపురం డివిజన్‌లోని లక్ష్మీగార్డెన్స్‌లో విలేకరులతో వారు మాట్లాడారు. ఎంపీపై జరిగిన కత్తి దాడిని రేవంత్‌రెడ్డి కోడికత్తి డ్రామా అంటూ వ్యాఖ్యానించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 1991లో ముఖ్యమంత్రి చెన్నారెడ్డిని దించేందుకు మత కల్లోలాలు సృష్టించి 400మందిని బలితీసుకున్న చరిత్ర కాంగ్రెస్‌ది అని గుర్తుచేశారు. తెలంగాణ కోసం సీఎం కేసీఆర్ అహింసా మార్గంలో 14ఏండ్లు ఉద్యమం చేశారన్నారు. కాంగ్రెస్, బీజేపీలు నీచ రాజకీయాలకు పాల్పడుతూ ప్రజల మధ్య గందరగోళ ం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. హత్యారాజకీయాలకు పాల్పడుతూ బీఆర్‌ఎస్ కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బ తీయాలని చూస్తే సహించమని హెచ్చరించారు.

- రామచంద్రాపురం, నవంబర్ 1

## బీఆర్‌ఎస్ గెలుపు ఏకపక్షమే

- మెజార్టీనే తేలాల్సి ఉంది
- కేసీఆర్ విడిచిన బాణం సునీతాలక్ష్మారెడ్డి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి
- మీ ఆడబిడ్డగా నన్ను ఆశీర్వదించండి
- అన్న మదన్‌రెడ్డి సహకారంతో నర్సాపూర్‌ను మరింత అభివృద్ధి చేస్తా
- ఓటర్లతో బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

శివ్వంపేట: దొంతి గ్రామంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

8



## సంక్షేమం కావాలంటే మళ్లీ బీఆర్‌ఎస్ రావాలి

- సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే సంక్షేమ పాలన
- అందోల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్
- అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారం
- నేరడిగుంట చౌరస్తాలో చిరు వ్యాపారుల కష్ట సుఖాలు తెలుసుకున్న ఎమ్మెల్యే
- కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలంటూ విజ్ఞప్తి
- ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ శ్రేణులు

8



అందోల్ :నేరడిగుంట చౌరస్తాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్